# ప్రజాశక్తి

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు






# రాజధానిలో భూ విక్రయాలు మందగమనం

**భారీగా ధరల పెరుగుదలతో వెనుకంజ - అమరావతి పరిసర గ్రామాల్లో భారీగా కొనుగోళ్లు**

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి**

రాజధాని గ్రామాల్లో క్రయ విక్రయాలు మందగించాయి. ఒక వైపు రాజధాని గ్రామాల్లో నిర్మాణాలు ప్రారంభం అవుతున్న వేళ భూముల కొనుగోలు మందగించడం భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులను కలవరపరుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని పనులు వేగం పుంజుకున్నాయి. ఇదే సమయంలో తమ భూములకు మంచి ధరలు వస్తాయని రాజధాని గ్రామాల రైతులు భావించారు. కానీ పరిస్థితి తలకిందులైంది. గత ఏడాది అక్టోబరు నుంచి ఇప్పటి వరకు రాజధాని గ్రామాల్లో క్రయ విక్రయాలు మందగించడంతో రైతులల్లో కంగారు మొదలైంది. గత ఏడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాజధాని అమరావతి అభివృద్ధి వేగం పుంజుకుంటుందని భావించి ఆయా గ్రామాల్లో భూముల ధరలను భారీగా పెంచారు. కొంతమంది వ్యాపారులు,



ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, డాక్టర్లు, నల్లధనం కలిగిన వారు రాజధాని గ్రామాల్లో స్థలాలు కొనుగోలుకు ఆసక్తి చూపారు. రాజధాని అభివృద్ధిపై ప్రభుత్వం పెద్ద ఎత్తున కసరత్తు చేస్తుండటంతో రియల్టర్ల మొత్తం ఒక్కసారిగా రాజధాని గ్రామాలకు వచ్చారు. జులై నుంచి సెప్టెంబరు వరకు ఒక మోస్తరుగా లావాదేవీలు జరిగాయి. అక్టోబరు నుంచి పూర్తిగా మందగించాయి. రాజధాని గ్రామాల్లో గజం రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు చెప్పడంతో కొనుగోలు దారులు వెనుకంజ వేశారు. ఇంత ధర పెడితే అభివృద్ధి చెందిన గుంటూరు, విజయవాడ నగరాల్లోనే స్థలాలు వస్తున్నాయని భావించి కొనుగోలు దారులు వెనక్కి తగ్గారు.అంతేగాక రాజధానికి సమీపంలో ఉన్న బౌద్ధారామం అమరావతి, క్రోసూరు, సత్తెనపల్లి, గుంటూరు రూరల్, తాడికొండ, పెదకాకాని, మంగళగిరి మండలాలతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలోని నందిగామ,చందర్లపాడు, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాల్లో కొనుగోలుకు పలువురు ఆసక్తి చూపారు. అమరావతి పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడం, జనసాంద్రత పెరగాలంటే కనీసం ఐదు నుంచి 10 ఏళ్లు వేచిచూడక తప్పదని ఈ లోగా అమరావతి పరిసరాలు ఇప్పటికే అభివృద్ధి

▶ 2లో

# రాజధాని అభివృద్ధికి సమన్వయంతో కృషి

**జిల్లా ప్రత్యేకాధికారి, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు**



సమావేశంలో మాట్లాడుతున్న కన్నబాబు

**ప్రజాశక్తి-గుంటూరు**

రాజధాని పరిధిలో భారీగా నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ప్రత్యేక అధికారి, సిఆర్‌డిఎ కమిషనర్ కె.కన్నబాబు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి సిఆర్‌డిఎ పరిధిలో నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కన్నబాబు మాట్లాడుతూ సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, ఇతర విభాగాల పనులు పున:ప్రారంభం కానున్నాయని చెప్పారు. సిఆర్‌డిఎ పరిధిలో చేపట్టనున్న నిర్మాణాలకు వచ్చే కార్మికులకు భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, అసాంఘిక శక్తుల నుండి కార్మికులకు రక్షణ కల్పించే విధంగా పోలీసు శాఖ చర్యలు చేపట్టాలని అన్నారు. నిర్మాణ రంగంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రాజధాని పరిధిలోని పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా అప్డేట్ చేయడం జరిగిందని, కార్మికులకు అవసరమైన వైద్య చికిత్స అందిస్తామని కన్నబాబుకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. నిర్మాణ పనులకు కార్మికులు కుటుంబాలతో పనులకు వస్తారు కాబట్టి వారి

▶ 2లో





సుందరయ్య నగర్‌లో మాట్లాడుతున్న అరుణ

# మహిళలపై దాడులను అరికట్టాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

సామాజిక ఉద్యమకారులు, సంఘసంస్కర్తలు జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం జయంతుల సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఐద్వా ఆధ్వర్యంలో సామాజిక న్యాయం సాధిద్దాం అనే నినాదంతో నగరంలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. స్థానిక పాతగుంటూరు, సుందరయ్య నగర్, ప్రగతినగర్, గుజ్జనగుండ్ల, కోబాల్డ్‌పేట, ప్రాంతాల్లో జరిగిన ఈ యాత్రల్లో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దళితులు, అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు దూరం చేస్తుందన్నారు. ఇప్పటికీ

▶ 2లో

# వెలకట్టలేనిది గురుశిష్య బంధం

**వర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వార్షికోత్సవంలో బాలలత**

**ప్రజాశక్తి - ఎఎన్‌యు**



మాట్లాడుతున్న బాలలత

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కామర్స్ లా, సైన్స్, ఫార్మసీ కళాశాలల వార్షికోత్సవం విద్యార్థుల కేరింతల మధ్య గురువారం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపల్ ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాదులోని సిఎస్‌బి ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ ఎం.బాలలత మాట్లాడుతూ గురు శిష్యుల అనుబంధం వెలకట్టలేదనిదని, బాధ్యతాయుతంగా ఆదర్శవంతమైన జీవనాన్ని విద్యార్థులు సాగించాలనే ప్రతి గురవూ కోరుకుంటారని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభతోపాటు స్థిరత్వం ముఖ్యమన్నారు. వ్యక్తి తలుచుకుంటే ఒక వ్యవస్థగా మారి, ఒక గొప్ప శక్తి కాగలడని

▶ 2లో

# గుంటూరు అభివృద్ధికి కృషి

- ఆర్‌యూబికి అవకాశం లేదు
- నిర్ణీత వ్యవధిలో శంకర్ విలాస్ ఆర్‌వోబి పూర్తి
- మంగళగిరిలో టాటా ఇన్నోవేషన్ హబ్
- ఖేలో ఇండియాలో బిఆర్‌స్టేడియంకు మహర్దశ
- రాజధాని నిర్మాణానికి శాఖలతో సమన్వయం
- ప్రజాశక్తితో గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు అభివృద్ధికి పలు ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. గుంటూరులో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలు ఆర్‌వోబిలు మంజూరయ్యాయన్నారు. ఆర్‌వోబి నిర్మాణం నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. క్రీడా మైదానాలు, పర్యాటక కేంద్రాల అభివృద్ధిపైనా దృష్టి సారించామన్న ఆమె గురువారం ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు తెలియజేశారు.**



**మంగళగిరిలో టాటా ఇన్నోవేషన్ హబ్ ?**

మంగళగిరిలో టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పలు సంస్థలు రానున్నాయి. వీటి ద్వారా పలువురికి ఉపాధి లభిస్తుంది. టాటా కన్సెల్టెన్సీలతో ఆయా కంపెనీల సామర్థ్యంకు అనుగుణంగా నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, ఉత్పత్తులకు మార్కెటింగ్ తదితర అంశాలపై చర్చిస్తున్నాం.

**గుంటూరు శంకర్ విలాస్ ఆర్‌వోబి పనులు?**

శంకర్ విలాస్ వద్ద ఉన్న ఆర్‌వోబికి కేంద్ర ప్రభుత్వం రూ.98 కోట్లు కేటాయించింది. ఆర్‌యుబికి ప్రస్తుతం ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. ఆర్‌వోబి నిర్మాణ సమయంలో కొన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజలు సహకరించాలి. ఇప్పటికిప్పుడు ఆర్‌యూబి కట్టిన తరువాతనే ఆర్‌వోబి కట్టాలనే డిమాండ్ సరికాదు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో చర్చించాం. అవకాశం లేదన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం అనుమతి ఇస్తే నిర్మించవచ్చు. నిర్ణీత కాల వ్యవధిలో ఆర్‌యూబి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకుంటాం.

**బిఆర్ స్టేడియం అభివృద్ధి?**

గుంటూరు బిఆర్ స్టేడియం అభివృద్ధికి పలు దఫాలుగా ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించాం. ఖేలో ఇండియా ద్వారా స్టేడియం అభివృద్ధి చేయవచ్చునని ప్రతిపాదనలు చేశాం. కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. త్వరలో అనుమతులు రావచ్చు. బిఆర్ స్టేడియంకి పూర్వ వైభవం కల్పించడానికి కృషి చేస్తున్నాం.

**రాజధాని గ్రామాల్లో నిర్మాణాలు?**

రాజధాని గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు ప్రారంభం కావడంతో జిల్లాకు చెందిన సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది. త్వరలో సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, ఇతర విభాగాల పనులు పున:ప్రారంభం కానున్నాయి. సిఆర్‌డిఎ పరిధిలో నిర్మాణాలకు వచ్చే కార్మికులకు భద్రత కల్పించడం, నిర్మాణ రంగంలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంపై ఇతర శాఖలతో సమన్వయం చేస్తున్నాం. నిర్మాణ రంగానికి సంబంధించి కాంట్రాక్టర్ల నియామకం ప్రభుత్వ నిబంధనల మేరకు చేపట్టాలని కార్మిక శాఖ నుంచి అనుమతి తదితర అంశాలపై ఇప్పటికే సిఆర్‌డిఏ అధికారులు చర్చించారు.

**మానస సరోవరం పార్కు అభివృద్ధి?**

పర్యాటక ప్రాంతంగా మానస సరోవరం వృద్ధి చేయవచ్చు. పిపిపి పద్ధతిలో సాధ్యం అవుతుందోమో పరిశీలించాలని నగర పాలక సంస్థ కమిషనర్‌ను కోరాం. పర్యాటకంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి.

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

## కళాకారుడు అన్నవరపు రాములు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

ప్రముఖ ప్రజా కళాకారులు అన్నవరపు రాములు (90) మృతి చెందగా ఆయన భౌతికకాయాన్ని గురువాయం సిపిఐ వినుకొండ ఏరియా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, నాయకులు ఆర్.వందనం కె.మల్లికార్జునరావు, పి.వెంకటేశ్వర్లు, పుల్లయ్య, మస్తాన్ సందర్శించి నివాళులర్పించారు. రాములతో కలిసి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భాగవతం నృత్య నాటిక ప్రదర్శించిన తోటి కళాకారులు సీనియర్ న్యాయవాది పి జె. లూకా, వందనం తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాములు కళాకారుడు గానే గాక నాలుగవ తరగతి ఉద్యోగ సంఘానికి చాలాకాలం నాయకత్వం వహించారు. వినుకొండలోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌లో ఉద్యోగం చేసి రిటైర్ అయిన ఆయనకు ప్రజా కళాకారుడిగా, సాంఘిక నాటకాలలో దర్శకుడిగా నటుడిగా అవార్డులు వచ్చాయి. రాములు మృతికి భాగవతం నృత్యం నాటిక గాయకులు బి.బాచి, తోటి కళాకారులు సంతాపం తెలిపారు.

## పేదల విద్యకు సాయం అందిస్తాం

ప్రజాశక్తి - వినుకొండ



విద్యలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందించే సంకల్పంతో శివశక్తి ఫౌండేషన్ ముందుకు సాగటం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన భార్య, ఫౌండేషన్ చైర్మన్ అయిన లీలావతి అధ్యక్షతన మెప్మా ఆర్పీల సమావేశం జరిగింది. ఆర్పీ మహిళలకు జీవీ ఆంజనేయులు చీరలను అందజేయగా లీలావతి మాట్లాడుతూ పేద కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే ఆదుకుంటామని చెప్పారు. తక్కువ జీతంతో కష్టపడి పనిచేస్తున్న మెప్మా ఆర్పీలు తమ పిల్లల్ని బాగా చదివించాలని, ఉన్నత విద్యకు తమ ఫౌండేషన్ తగిన సాయం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నరసరావుపేట ఆర్డీవో మధులత, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, పివి సురేష్‌బాబు పాల్గొన్నారు.

## కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతినెలా ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. గురువారం నగర పాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్‌ని కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాధిపతులకు చెప్పారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్‌ల సమస్యలపై గ్రీవెన్స్‌లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు ఇ.మధుబాబు, బి.ముత్యాలరావు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు అర్జీలిచ్చారు.

**శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు**

గుంటూరు శివారు ప్రాంతాల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు. బుడంపాడు, నగరాలు, గోరంట్ల తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాల మేరకు సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. కార్మికులను రేషనలైజేషన్ ద్వారా పారిశుద్య పనుల మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో సమస్యలు, అంతరాలు గుర్తించామని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. బుడంపాడులో గత పర్యటనలో ఆదేశించిన పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని, ఆయా పనుల్లో జాప్యంపై ఇంజినిరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.

# విధుల్లోకి తీసుకోవాలని, జీతాలివ్వాలని నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా




కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేశామని, ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమ పేర్లు ఆప్కాస్‌లో నమోదయ్యాయని, అయినా మిగిలిన కార్మికులతోపాటు నెలకు రూ.21 వేలు ఇవ్వకుండా 10-15 రోజులకు మాత్రమే వేతనాలలివ్వడం ఏమిటని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆవేదనకు గురయ్యారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసనలో యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికులకు న్యాయం చేయాలని అనేక మార్లు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేను ఇతర అధికారులను కలిసి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. పట్టణ పరిధి, జనాభా పెరిగినప్పటికి 20 ఏళ్ల క్రితం నియమించిన కార్మికుల సంఖ్య పెరగక ఉన్నవారిపైనే పనిభారం పడుతోందని చెప్పారు. అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికుల గోడు వినాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు జీవరత్నం, వీరకుమార్, నరసింహరావు, నవీన్, కృపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్‌బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

# కన్నీళ్లు పెట్టిస్తూ.. నవ్వులు పూయిస్తూ..

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఈనెల 12 నుంచి ప్రారంభమైన వైయస్సార్ కళాపరిషత్ ఆహ్వాన నాటిక పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రామలింగేశ్వరపేట ఓపెన్ ఆడిటోరియంలో ప్రదర్శిస్తున్న నాటికలు ఆద్యంతం ప్రేక్షకులను రంజింపజేస్తున్నాయి. గురువారం కళాంజలి హైదరాబాద్ వారు ప్రదర్శించిన 'అన్నదాత' నాటిక సందేశాత్మకంగా నిలిచింది. ఆరుగాలం శ్రమించిన రైతు ప్రకతి వైపరీత్యాల కారణంగా ఓ పైపు నష్టపోతుంటే, మరోవైపు పండించిన పంటను దళారీలు దోచేయడం పరిపాటిగా మారింది. అదే సమయంలో దేశానికి వెన్నెముక రైతు అని ఊదరగొట్టే నాయకులు, అధికారులు రైతులను ఆదుకోవడంలో, పండించిన పంటకు మద్దతు ధరను కల్పించడంలో విఫలమవుతున్న సందర్భాలు అనేకం. అదేమని ప్రశ్నించిన రైతులను ప్రభుత్వాలు దోషులుగా చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ పరిణామాలకు కారణం ఎవరు? రైతు సమస్యకు పరిష్కారం ఉందా? అన్నదే ఇతివృత్తం. రెండో ప్రదర్శనగా సహృదయ ద్రోణాదుల వారి 'వర్క్ ఫ్రం హోం' నాటిక హాస్యాన్ని పండించింది. ఓ సాఫ్ట్వేర్ ఇంజినీర్‌లో ఉన్న మరో కోణం పాకశాస్త్రం. సాఫ్ట్వేర్ ఇంజినీర్ పనిచేస్తూ వంటలతో కూడా కుటుంబాన్ని మెప్పించేవాడు. అలాంటి వ్యక్తికి వంటే చేతగాని భార్య లభించడం, కనీసం కాఫీ పెట్టడం కూడా చేతగాని భార్య తాను సంతోషించడమే కాకుండా, తన భర్త వంటకాలను రుచి చూడాలంటూ నిత్యం బంధువులను ఇంటికి ఆహ్వానించడం, వాళ్లు రోజులకు రోజులు ఇంట్లో బస చేయడం, వారికి వండి పెట్టేందుకు వర్క్ ఫ్రం హోం తీసుకోవడం ఆసక్తికర పరిణామం. చివరికి అటు ఉద్యోగం చేయలేక సౌమ్య లక్ష్మీ హోమ్ ఫుడ్స్ ప్రారంభించి ఉద్యోగానికి చరమగీతం పాడటం కొసమెరుపు. ఆద్యంతం పువ్వులు పూయించిన నాటికకు మూల కథ కేకే భాగ్యలక్ష్మి, నాటకీకరణ అద్దేపల్లి భరత్ కుమార్ కాగా దర్శకత్వ బాధ్యతలను డి.మహేంద్ర నిర్వహించారు. తెనాలి కళాపరిషత్ బృందం ఆరాధ్యుల కన్నా, అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి పర్యవేక్షించారు.



అన్నదాత నాటికలో సన్నివేశం

## రాజధానిలో భూ విక్రయాలు మందగమనం

చెంది ఉండటంతో కొనుగోలు దారులు ఆయా ప్రాంతాలపై దృష్టిసారించారు. రాజధానిలో గతంలో ఉన్న ధరలను రెట్టింపు చేయడంతో కొనుగోలు దారులు ఒక్కసారిగా పునరాలోచనలో పడ్డారు. కేవలం హడావుడిగా వచ్చి చూసి వెళ్లే వారి సంఖ్య పెరగడమే తప్ప రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. ఈనేపథ్యంలో రాజధాని పరిసరాల్లోనే ఎక్కువగా క్రయ వికయాలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం రాజధాని విస్తరణ, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు పేరుతో మరో 44 వేల ఎకరాలు భూ సమీకరణ ద్వారా తీసుకోవాలని ఆలోచిస్తున్నట్టు వార్తలు రావడంతో తాడికొండ, అమరావతి, మేడికొండూరు, పెదకాకాని మండలాల్లో అలజడి ప్రారంభం అయింది.

**రాజధానిలో రిజిస్ట్రేషన్లు తగ్గాయి**

గుంటూరుజిల్లాలో రిజిస్ట్రేషన్లు ద్వారా 2024-25లో రూ. 1166.77 కోట్లు ఆదాయం రావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధేశించగా రూ.971.89 కోట్లు వచ్చాయని, మొత్తం 1,34,335 రిజిస్ట్రేషన్లు జరిగాయని జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ తెలిపారు. జిల్లా అంతటా రిజిస్ట్రేషన్లు పుంజుకున్నా రాజధాని గ్రామాల్లో మాత్రం నెమ్మదిగా జరుగుతున్నాయని వెల్లడించారు. అనంతవరం, మందడం, తుళ్లూరు రిజిస్ట్రేషన్లు కార్యాలయం పరిధిలో లావాదేవీలు మందగమనంగా సాగుతున్నాయన్నారు. అనంతవరం రూ.32.15 కోట్ల ఆదాయం రావాలని లక్ష్యంగా నిర్ణయించగా గడచిన ఆర్ధిక సంవత్సరంలో రూ.22.44 కోట్లు మాత్రమే వచ్చిందన్నారు. అనంతవరంలో రూ.6.08 కోట్లకు గాను రూ.3.54 కోట్ల ఆదాయం వచ్చింది. అలాగే తుళ్లూరు కార్యాలయంలో రూ.16.89 కోట్ల గాను రూ.18.73 కోట్ల ఆదాయం వచ్చిందని వివరించారు.

## రాజధాని అభివృద్ధికి సమన్వయంతో కృషి

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలలోని చదువుకునే పిల్లలను దగ్గరలోని స్కూల్స్‌లలో, పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ పీడీ, డిఇఒకు సూచించారు. నిర్మాణ రంగానికి సంబంధించి కాంట్రాక్టర్ల నియామకం ప్రభుత్వ నిబంధనల మేరకు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల మేర భవన నిర్మాణాలు చేపట్టాలని అగ్నిమాపక శాఖ అధికారులకు చెప్పారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ భవన నిర్మాణ ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్మికులకు చట్టపరంగా అందించాల్సిన సౌకర్యాలపై దష్టి పెట్టాలన్నారు. నిర్మాణ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం చక్కగా చేపట్టలని డిపిఒకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువకులకు కాంట్రాక్టర్లతో మాట్లాడి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నిర్మాణాలకు సంబంధించి అవసరమైన మెటీరీయల్ అందేలా భూగర్భ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్ఒ ఎన్.ఎస్.కె. ఖాజావలి, జెడ్పీ సిఇఒ జ్యోతిబసు, డిఇఒ రేణుక, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## మహిళలపై దాడులను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

అంటరానితనం, కుల వివక్ష, రెండు గ్లాసులు పద్ధతి కొనసాగుతున్నాయని, కులాంతర వివాహాలు చేసుకున్న వారిని చంపుతున్నారని అన్నారు. మూఢనమ్మకాలకు ఆజ్యం పోస్తూ కులమతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. మద్యం, మత్తు పదార్థాలు సేవించి చిన్నా పెద్ద తేడా లేకుండా పసిబిడ్డలపై ముసలి వాళ్లపై అత్యాచారాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పని ప్రదేశాల్లో అంతర్గత లైంగిక వేధింపుల కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలు విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధర పెరగడం వల్ల ఆ భారం మహిళలపై పడుతుందని వీటిని అరికట్టకుండా చోద్యం చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేకుంటే మహిళలంతా ఐక్యమై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు జి.రమణ ఎ.కళ్యాణి, ఫాతిమా నాగలక్ష్మి, సుకన్య సౌజన్య పాల్గొన్నారు

## వెలకట్టలేనిది గురుశిష్య బంధం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్బోధించారు. నిబద్ధత కలిగిన వారు ఏదైనా సాధించవచ్చని ఒక గొప్ప ఉదాహరణగా ఎలన్ మస్క్ జీవితాన్ని ఉదహరించారు. గౌరవ అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర గ్రీవిన్స్ సెల్ అధికారి చిటికెల చిన్నారావు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సామర్థ్యాలను, అభిరుచులను గుర్తెరిగి ఆ దిశగా కృషి చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. విద్యాభ్యాసంతో పాటుగా నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే అనేక రంగాల్లో నిష్ణాతులుగా మారవచ్చని చెప్పారు. ఉపాధి పొందడమే కాకుండా ఎంతోమందికి ఉపాధిని కల్పించేలా ఎదగాలని పిలుపునిచ్చారు. ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావు మాట్లాడుతూ నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందిన వర్సిటీ ప్రొఫెసర్లయిన ఎం.త్రిమూర్తిరావు, వై.అశోక్‌కుమార్, ఎన్‌వి.కృష్ణారావు, పూర్ణచంద్రరావును సత్కరించారు. వేడుకల్లో భాగంగా వికలాంగ కళాకారుల బృందమైన స్వరనేత్ర వారి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జానపద గాయకులు దామోదర గణపతిరావు బృందం జానపద గీతాలతో అలరించింది. చలనచిత్ర గాయకురాలు సాయి శిల్ప తన సినీ గీతాలతో ఉత్సాహపరిచారు. వర్సిటీలోని డాన్స్ విభాగం తమ నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సిహెచ్ లింగరాజు, డాక్టర్ రవిశంకర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ దూరదర్శన్ విభాగాధిపతి డాక్టర్ జి.కొండలరావు, సైన్స్, ఫార్మసీ కాలేజీల ప్రిన్సిపాళ్లు కె.వీరయ్య, ఎ.ప్రమీలరాణి పాల్గొన్నారు.

## మత చిచ్చు పెడుతున్న పవన్‌కల్యాణ్ : కె.రామకృష్ణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్రంలో రాజకీయ మంటలు చెలరేగాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. మండలంలోని చినకాకానిలో జరుగుతున్న జన సేవాదళ్, ఎనిమిదో రోజుకి చేరిన సందర్భంగా గురువారం ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లిమ్ మైనార్టీలను భయభ్రాంతులకు గురి చేయడానికి కేంద్రం పూనుకుందన్నారు. తిరుపతిలో లడ్డు కల్తీ విషయం ఏమైందని ప్రశ్నించిన ఆయన ఆవులు చనిపోయాయని మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య పవన్ కళ్యాణ్ చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. మోడీ 11 ఏళ్ల పాలనలో అప్పులు పెరిగాయని, కార్పొరేట్లకు దోచిపెట్టారని దుయ్యబట్టారు. రోజా వ్యాఖ్యలను రామకృష్ణ ఖండించారు. సభకు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా నాయకులు ఎ.వనజ, జె.అజయ్ కుమార్, ఎన్.వెంకటేశ్వరరావు, డి.శంకర్, చిన్ని తిరుపతయ్య పాల్గొన్నారు.

## నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

### నలుగురు యువకులు అరెస్ట్

**ప్రజాశక్తి- తాడేపల్లి**

తాడేపల్లి కృష్ణ కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలోగంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో గురువారం తాడేపల్లి సిఐ బి.కళ్యాణ్ రాజ్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి మంగళగిరి నార్త్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజ్ ఆధ్వర్యంలో తాడేపల్లి కృష్ణ కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలో నలుగురు యువకులు పీత దినేష్ కుమార్, కోడె సూర్య గణేష్, మళ్లీ శెట్టి అనిల్, కళ్ళం అనిల్ రెడ్డి, గంజాయి సేవిస్తూ, అమ్ముతున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. వారి వద్ద నుండి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. యువకులు గంజాయికి బానిసలు అవ్వడానికి వారు తల్లిదండ్రులు లేకపోవడం, ప్రేమ విఫలవటం వంటి కారణాలు చెబుతున్నారని అన్నారు. అక్రమంగా గంజాయి సేవించిన, అమ్ముతున్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సీఐ బత్తుల కళ్యాణ్ రాజు, ఎస్సై ఖాజావలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి సిహెచ్ మురళీకృష్ణ

## ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చేర్చాలని ర్యాలీ

**ప్రజాశక్తి - చేబ్రోలు :** బడిబాట కార్యక్రమంలో భాగంగా శుద్ధపల్లి గ్రామంలో ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్చాలని ర్యాలీ నిర్వహించారు.సుద్ధపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారథి, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు యేసు బాబు, షమీమున్నీసా బేగం, షేక్ కరీముల్లా, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వరరావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మేకల సుబ్బారావు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు మాట్లాడుతూ శుద్ధపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చి పదవ తరగతి వరకు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన విశాలమైన భవనాలను పిల్లల కోసం నిర్మించి నాణ్యమైన విద్య అందిస్తుందని అన్నారు. ప్రతి పిల్లవానికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్, షఉలు అందిస్తుందని తెలిపారు. అందువలన గ్రామంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్చాలని తద్వారా వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి - మంగళగిరి :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణంలోని గండాలయపేటకు చెందిన ఎస్ వెంకటేశ్వరమ్మకు రూ. 45,000 వేలు, టిప్పర్ల బజార్‌కు చెందిన గోలి బాలాజీకి రూ. 35,000 వేలు, బ్యాంకు కాలనీకి చెందిన సయ్యద్ హమీష్ జాద్‌కు రూ. 48,333 వేలు, బాప్టిస్ట్ పేటకు చెందిన బత్తుల విజయలక్ష్మికి రూ. 30,028 వేల విలువైన చెక్కులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 3వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, జనసేన నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, ఎస్టీ సెల్ మంగళగిరి పట్టణ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, గోసాల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల కృషి ఫలించింది

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

ఎస్‌సి వర్గీకరణకు కూటమి ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయడంతో ఇప్పటి వరకు వివాదాలకు సిఎం చంద్రబాబు ముగింపు పలికారని పెదకూరపాడు టిడిపి దళిత నాయకులు ఆశీర్వాదం బాలయ్య తెలిపారు. గుంటూరులోని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ కోసం మాదిగలు 30 ఏళ్లపాటు పోరాటం చేశారన్నారు. చంద్రబాబు మొదటి నుంచి వర్గీకరణకు అండగా నిలబడ్డారని తెలిపారు. అయితే మాజీ ముఖ్యమంత్రి జగన్ వర్గీకరణ జరగకుండా పలు రూపాల్లో అడ్డుపడ్డారని తెలిపారు. వైసిపిలో మాదిగ నాయకులతో ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడించారని తెలిపారు. కానీ చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ చేశారని తెలిపారు. వైసిపి తప్ప అన్ని పార్టీలు వర్గీకరణకు సహకరించాయని ఆయన తెలిపారు. జగన్ నిర్వీర్యం చేసిన అంబేద్కర్ విదేశీ విద్యను చంద్రబాబు నాయుడు పున: ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**ప్రజాశక్తి - తెనాలి**

మర్డర్ కేసులో నిందితుడు వాయిదాలకు కూడా హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ కె ఆనంద్ గురువారం తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం 2022లో నందివెలుగు జాషువా నగర్‌లో జరిగిన ఓ హత్య కేసులో రెండవ నిందితుడిగా ఉన్న ఎస్.కె జాన్ బాబు గత రెండు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్నాడు. వాయిదాలకు కూడా హాజరు కావడం లేదు. విజయవాడ నున్న మండలం, కండ్రిక గ్రామానికి చెందిన నిందితుడిని గురువారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించి నెల్లూరు జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## రైల్వే స్టేషన్లో మహిళ మృతి

**ప్రజాశక్తి తెనాలి :** స్థానిక రైల్వే స్టేషన్ లో ఒకటో నెంబర్ ప్లాట్ఫారంపై మహిళ మృతి చెంది ఉండటానికి గుర్తించిన స్టేషన్ సూపరింటెండెంట్ జి ఆర్ పి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహం వద్ద లభ్యమైన ఆధార్, మరికొన్ని కోర్టు పేపర్స్ ఆధారంగా ఆమె రేపూరి నాగ రంజిత (60)గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి సమక్షంలో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

## బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

**ప్రజాశక్తి తెనాలి :** బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, కిడ్నాప్‌కు యత్నించిన ఘటనలో నిందితుడిని రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కె ఆనంద్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 13న బుర్రిపాలెం రోడ్డు ఏ ఎస్ ఎన్ కాలేజి సమీపంలో బాలిక సైకిల్ పై వెళుతుండగా దుగ్గిరాల గ్రామానికి చెందిన బక్కెన రవిబాబు అడ్డగించాడు. సమీపంలోని పొలాల్లోకి లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి నిందితుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం తెనాలి రైల్వే స్టేషన్ అవుట్ గేట్ వద్ద నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి అతనికి 14 రోజు రిమాండ్ విధించారు. నిందితుడిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

## ఘర్షణకు పాల్పడిన ఇరు గ్రూపులపై కేసులు

**ప్రజాశక్తి - తెనాలి :** చిన్నపిల్లలు ఆడుకునే విషయంలో జరిగిన గొడవలో పెద్దలు జోక్యం చేసుకొని పరస్పరం ఘర్షణకు పాల్పడిన ఘటనలో పదిమందిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ పరిధిలో పెదరావూరు గ్రామం చిన్న పల్లె లో ఈనెల 12న చిన్నపిల్లల ఆడుకునే విషయంలో పెద్దలు గొడవపడ్డారు. ఒక వర్గానికి గరిక వెంకటేశ్వరరావు, మరో వర్గానికి కనపర్తి శిరీష నాయకత్వం వహించారు. ఇరు వర్గాలకు సంబంధించి పదిమందిపై నాన్బెట్కలబుల్ కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్సై కె ఆనంద్ తెలిపారు.

## ఆగిఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఇసుక లారీ

**ప్రజాశక్తి చేబ్రోలు :** మండల ంలోని గుంటూరు తెనాలి రోడ్డు వేజెండ్ల అడ్డరోడ్డు వద్ద అదుపు తప్పిన భారత్ బెంజ్ ఇసుక లోడు లారీ ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టి , రోడ్డు పక్కనే ఉన్న ఫ్రూట్స్ షాపుల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ నుండి లారీ డ్రైవర్ పరారయ్యాడు. ఫ్రూట్ షాప్ నిర్వాహకు రాలు, తాను ఏర్పాటు చేసుకున్న షాపు పూర్తిగా దెబ్బతిన్నదని, తనకు జరిగిన నష్టాన్ని ఆర్థికంగా సహాయం చేయాలని పోలీసు లకు కోరింది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## రెగ్యులర్ చేయాలని సిహెచ్ఒల నిరసన

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ గురువారం నిరసన వ్యక్తం చేశారు. విధుల్లో చేరి ఆరేళ్లు దాటిందని, నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 23 శాతం జీతాలు పెంచాలన్నారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో పాటు వేతనం ఇవ్వాలని, ఐదు శాతం ఇంక్రిమెంట్ పాలసీ అమలు చేయాలని, ఇపిఎఫ్‌ను పునరుద్ధరించాలని కోరారు.

## నూతన సిఐగా నాగమల్లేశ్వరరావు

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్



పట్టణ నూతన సిఐగా ఎన్.నాగమల్లేశ్వరావు గురువారం భాద్యతలు చేపట్టారు. ఆయన గతంలో గుంటూరు డిసిఆర్‌బిలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా పనిచేసిన బొప్పన బ్రహ్మయ్య గుంటూరు రేంజి విఆర్‌కు వెళ్లారు.



విద్యార్థికి దుస్తులు, సాయం అందిస్తున్న సంఘం నాయకులు

## పేద విద్యార్థికి రూ.30 వేల సాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బీటెక్ చివరి ఏడాది చదువుతున్న గుంటూరుకు చెందిన పేద విద్యార్థికి పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అండగా నిలిచింది. గుంటూరు మిర్చి యార్డ్‌లో మిర్చి కమీషన్ దుకాణంలో గుమస్తాగా పని చేస్తున్న చిన్ని కోటేశ్వరరావు కుమారుడు శివనరసింహారావు ఏలూరు జిల్లా భీమవరం విష్ణు కళాశాలలో బీటెక్ చదువుతూ చివరి సెమిస్టర్ ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నాడు. ఇది తెలిసి పొన్నూరుకు చెందిన బాపనపల్లి ప్రభాకరరావు సెమిస్టర్ ఫీజు చెల్లించారు. వసతి గృహానికి చెల్లించాల్సిన ఫీజులు చెల్లించకపోవడం, కనీస ఆర్థిక సౌకర్యాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ.30 వేలతోపాటు దుస్తులు అందించారు. ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు, మిస్టర్ గ్రాండ్ జంట్స్ షోరూమ్ అధినేత అత్తులూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిభ కలిగి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్యవైశ్య పేద విద్యార్థులకు తమ సంఘం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఎందరో ఆర్యవైశ్య పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. సంఘం ద్వారా సహాయం పొంది ఉన్నత చదువులు అనంతరం ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడిన యువత కూడా పేద విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే కుటుంభం, ప్రాంతం అభివృద్ధి చెందుతాయని నమ్మి సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేస్తున్న ఆర్థిక సహాయం వలన మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు టి.రామకృష్ణ ,జి.శ్రీనివాసరావు, దొగిపర్తి విజయ్, మురళి, తుమ్మలపెంట మస్తాన్, కృష్ణ, చెరుకూరి సురేంద్ర, వనమా ప్రభాకర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణాలు, మండల కేంద్రాల్లో ఈ-వేస్ట్ కేంద్రాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారులు

మున్సిపాలిటీలతోపాటు అన్ని మండలాల్లోనూ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నాటికి ఏర్పాటు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఈఓపిఆర్డిలతో కలెక్టర్ గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వారం ప్రభుత్వం నిర్దేశించిన ఈ-చెక్ అంశానికి అనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇందులో 13 శాఖలు భాగస్వాములు కావాలని చెప్పారు. ఆయా శాఖలపరంగా చేయాల్సిన విధులను, అంశాలను వివరించారు. గ్రామ, వార్డు స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలను సైతం యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. చేసిన కార్యక్రమాలను బట్టే జిల్లాకు ర్యాంకింగ్ వస్తుందని తెలిపారు. ఈ వారం ఈ-చెక్ అంశంతోపాటుగా, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ఆసుపత్రులు, మార్కెట్లు, పట్టణ కేంద్రాలను పరిశుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌జీఓలు, యువత, సామాన్య ప్రజలను సైతం పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను మహిళా స్వయం సహాయక సంఘాలే నిర్వహిస్తాయని, దీనికోసం సంఘ సభ్యులకు శిక్షణివ్వాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ చెత్త సేకరణలో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీ సైకిల్, రీ యూజ్)పై దృష్టి పెట్టాలని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ గవర్నన్స్‌పై దృష్టి పెట్టి, ప్రాచుర్యం కల్పించాలని కోరారు. పిజిఆర్ఎస్ వినతులను సంపూర్ణంగా, అర్జీదారుడు సంతృప్తి పడే విధంగా పరిష్కరిస్తేనే వారి నుంచి ప్రభుత్వానికి సరైన ఫీడ్‌బ్యాక్ వస్తుందని స్పష్టం చేశారు. పింఛన్లను పంపిణీ చేసే సమయంలో ప్రజలు తెలియజేసే సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, తాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎంఇల సర్వే, నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తోపాటు ఎస్పీ కె.శ్రీనివాసరావు నరసరావుపేట కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.

**సోమవారం టౌన్ హాలులో గ్రీవెన్స్**

ప్రతి సోమవారం నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం రానున్న సోమవారం నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గస్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా ఈ దఫా నరసరావుపేట నియోజకవర్గాన్ని ఎంపిక చేశామని పేర్కొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-ఈపూరు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో లక్ష్యాలను సాధించేందుకు సమర్థవంతంగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించకపోవడంతో చులకనగా చూస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం నల్లరిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లతరబడి ఒకే జీతంతో లక్ష్యాల సాధనకు శ్రమిస్తున్నామన్నారు. 19 ఏళ్ల సర్వీసును గుర్తించి గ్రామపంచాయతీ ఉద్యోగిగా క్రమబద్ధీకరించాలని, హెచ్ఆర్ పాలసీ, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, గ్రాట్యూటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్హతల ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న ఒకరోజు పనులను పూర్తిగా నిలిపివేసి పెన్‌డౌన్ కార్యక్రమం, 28న విధులను పూర్తిగా బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎంపిడిఒ కె.ప్రభాకరరావుకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు జి.వీరాంజనేయులు, పి.వెంకటేష్, బి.వెంకట్రావు పాల్గొన్నారు.



## షూటింగ్ బాల్ జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికలు మండలంలోని గుడిపూడి జెడ్‌పి పాఠశాలలో గురువారం నిర్వహించారు. పోటీలను పాఠశాల హెచ్ఎం టి.సోమనాథ్ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా బాలుర విభాగంలో 35 మంది బాలికల విభాగంలో 30 మంది హాజరయ్యారు. ఎంపికైన వారిని 25, 26 తేదీలలో చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు తీసుకెళ్తామని అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మువ్వా నరసింహారావు, కోనంకి కిరణ్ కుమార్ తెలిపారు.

**బాలుర జట్టు**


ఎం.మణికంఠ, వి.వర్షిత్, ఎస్.భార్గవ్, జి.నాగ హనుమ, జి.వెంకటేష్, ఎస్.సుధీర్, జి.రంగా, బి.గోపి, జి.సురేష్, ఎ.సూర్య, కె.శశి, శనగల భార్గవ్, స్టాండ్‌బైలుగా కె.జోసఫ్, పి.ఆనంద్ ఎంపికయ్యారు.

**బాలికల జట్టు**

పి.నందిని, ఎస్.సుస్మిత, ఎమ్.వీరలక్ష్మీ, కె.ఉష, సి.హెచ్.సంజన, ఎస్.సింధూర, పి.సులోచన రాణి, సి.చంద్రిక, కె.యశస్విని, ఎల్.మహాలక్ష్మి, కె.వేదవతి, ఎం.కీర్తన, స్టాండ్‌బైలుగా ఎ.హేమ శివమణి, కె.వసంత కుమారి ఎంపికయ్యారు.



## చిత్రకారుడు ప్రసాదరావుకు అవార్డులు



**ప్రజాశక్తి - వినుకొండ :** పట్టణానికి చెందిన అంతర్జాతీయ చిత్రకారుడు బొడ్డుచర్ల ప్రసాదరావును రాజస్థాన్‌కు చెందిన కళ కంజి ఫౌండేషన్ వారు 'భారతమ కళ కీర్తి సమాన్' అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డును ఆయన గురువారం అందుకున్నారు. ఇదిలా ఉండగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన జ్యోతి లలిత కళ అకాడమీ వారు ఆన్‌లైన్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్, కాంపిటీషన్ నిర్వహించగా 650 మంది చిత్రకారులు పాల్గొన్నారని, వీరిలో 10 మందికి ఉత్తమ ఆర్టిస్ట్ అవార్డులు దక్కినట్లు ప్రసాదరావు తెలిపారు. తనకు రెండో బహుమతి లభించిందన్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ :** అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం సత్తెనపల్లి పట్టణంలోని భవిష్య స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం సంభవించినపుడు ఎలా ఎదుర్కోవాలో డెమో ఇచ్చారు. సత్తెనపల్లి అగ్నిమాపాక అధికారి ఎం.వి సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఐ.శ్రీధర్, సీనియర్ లీడింగ్ ఫైర్‌మాన్ ఎ.శ్రీనివాసరావు, డ్రైవర్ ఆపరేటర్ సి.హెచ్ సాగర్ బాబు, ఫైర్‌మాన్‌లు ఎం.మోహన్‌బాబు, బి.నాగేశ్వరావు, బాబ్జి పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి



అడిషనల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పర్మినెంట్ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో 16 నెలల ఈఎస్ఐ, పిఎఫ్ తమ ఖాతా వేయాలని, 24,500 నెలకు వేతనం ఇవ్వాలని, వాహనాలను మరమ్మతులు చేయాలని డిమాండ్స్‌తో ధర్నా చేశారు. అనంతరం అడిషనల్ కమిషనర్ కే శకుంతలకు వినతి పత్రం అందజేశారు. పర్మినెంట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పబ్లిక్ హాలిడేస్, పండగ సెలవులు, ఆప్షనల్ హాలిడేస్ చట్ట ప్రకారం అమలు చేయాలని, 2019 నుండి యూనిఫామ్ ఇవ్వాలని, 2021 నుండి చెప్పులు, సబ్బులు, సాక్షులు, 2022 నుండి నూనెలు ఇవ్వాలని వినతిపత్రంలో విన్నమించారు. కొంతమంది కార్మికులకు ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు డిఏలు అమలు చేయాలని, సీనియర్ పర్మినెంట్ కార్మికులకు ఆఫీస్ డ్యూటీ వేయాలని తదితర డిమాండ్స్ తో వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కమిషనర్ సమస్యలపై స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెన్నయ్య, వివి జవహర్లాల్, ఎం బాలాజీ, పట్టణ నాయకులు కె. ఏడుకొండలు, క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు ఎం రవి, డి శివ, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో బాబు ప్రసాద్, మున్సిపల్ కార్మికులు

# ఆప్కాస్ రద్దు దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం పురపాలక సంఘ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కె బాబు ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆప్కాస్ ఉండేదని దాని ద్వారా కార్మికులకు జీతభత్యాలు చెల్లింపులు, కొంత మేరకు భరోసా ఉండేదన్నారు. అయితే కొత్త ప్రభుత్వంలో ఆప్కాస్‌ను రద్దుచేసి కాంట్రాక్టు వ్యవస్థను తేవటం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థలో కార్మికులు బానిసలుగా కాంట్రాక్టర్ల వద్ద పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈఎస్ఐ హాస్పిటల్ అందుబాటులో ఉండేదని ప్రస్తుతం ఆ సౌకర్యం లేక కార్మికుల వైద్య సేవలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. మహిళా కార్మికులకు ఏడాదికి 20 రోజుల సెలవు ఉంటే దానిని 15 రోజులకు కుదించారని, కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు కూడా పనిచేస్తున్నారని, అయినప్పటికీ వేతనాలలో భారీ వ్యత్యాసం ఉందన్నారు. యూనిఫామ్, సబ్బులు, కొబ్బరి నూనె తదితరాలు సకాలంలో ఇవ్వని కారణంగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ను కలిసి కార్మికుల సమస్యలపై వివరించారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ధర్నాలో ధనలక్ష్మి, ఎం పద్మ, వి సుధాకర్, పి జయలక్ష్మి, ఎం పద్మావతి, శ్రీను, నాగరాజు, ఎస్ గోపి, కనక లక్ష్మి, అంజయ్య, నారాయణ, నాగేంద్రబాబు, నాగలక్ష్మి పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకోవాలి

### 135వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా జోక్యం చేసుకోవాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. తమకు రావలసిన బకాయిల కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 135 రోజులకు చేరుకున్నాయి. ఎం శారద, వి లక్ష్మి, సువర్ణ కుమారి, మానస, శ్రీ చరిత, రమణ కూర్చున్నారు. దీక్షలను ప్రారంభించిన దుర్గారావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఇచ్చిన మీ మేరకు సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే గత పాలకులకు పట్టిన గతే వీరికి పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని కోరారు. సిమెంట్ ఫ్యాక్టరీ భూమి 135 ఎకరాలను వేలం ద్వారా యాజమాన్యం కారు సౌకగా కొట్టేసారని వివరించారు. ఇక్కడ కూడా నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అంకయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, ఎం గురవయ్య, భాష, సుబ్బారావు, ఇస్మాయిల్, శారమ్మ, కొండయ్య, మాణిక్యం మాణిక్యం, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# 23 నుండి బాలలకు సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నాలుగో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఏడు రోజులు పాటు తాడేపల్లి గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలల సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గుడ్ న్యూస్ హైస్కూల్ ప్రిన్సిపల్ జె ఆరోగ్య దాస్, ఏంటీఎంసీ బాలోత్సవం కోశాధికారి గాది సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం గుడ్ న్యూస్ హైస్కూల్లో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో వెస్ట్రన్ డ్యాన్స్, జానపద నృత్యాలు, కోలాటాలపై శిక్షణ ఉంటుందని చెప్పారు. పిల్లలకు ఎటువంటి వ్యాపకం లేకపోతే సెల్ ఫోన్, టీవీ ఇతర అలవాట్ల గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ే విద్యార్థిని విద్యార్థుల్లో సజనాత్మకత, టీం వర్క్, వ్యాయామం, మేధోశక్తి, క్రమశిక్షణ మొదలైన నైపుణ్యాలు పెంచడానికి సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని తెలిపారు. తాడేపల్లిలో చదివే ఏ పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులైన ఇందులో పాల్గొనవచ్చని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఫీజు వంద రూపాయలు చెల్లించాలని కోరారు. వివరాలకు8106299498, 9866029486 నెంబర్లను సంప్రదిం చాలని తెలిపారు. కార్యక్రమంలో గుడ్ న్యూస్ హై స్కూల్ పిటి అజయ్ కుమార్, బాలోత్సవం ప్రతినిధి బిట్ర రామారావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నమయ్య పార్కు అభివృద్ధికి కృషి

### రిటైనింగ్‌వాల్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి




తమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగిర పరుస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. స్థానిక 38వ డివిజన్ బృందావన్ గార్డెన్స్ అన్నయ్యపార్కు వాకింగ్ ట్రాక్ చుట్టూ రూ.50 లక్షల అంచనాలతో రిటైనింగ్ వాల్ నిర్మాణంకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. కొద్దిసేపు వాకర్స్‌తో ముచ్చటించారు. పార్కు పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆమె స్థానికులతో మాట్లాడుతూ నియోజకవర్గములో అన్ని ప్రాంతాలు అభివద్ధి చేసి, తన పనితనంతో ఎన్డీయే కూటమి అభివద్ధి మార్క్ చూపిస్తానని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం మూడునెలల్లో పూర్తి చేస్తామన్నారు. అన్నమయ్య పార్కు చెరువులో మంచినీటిని నింపితే సుందరంగా ఉండడంతో పాటు, తమ ప్రాంతాలో భూగర్భ జలాలు పెరుగుతాయని, అలాగే వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం నిర్వహించుకోవటానికి బాగుంటుందని స్థానికులు ఆమెకు తెలిపారు. దాతలు ముందుకు వస్తే, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అన్నమయ్య పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం నుండి హనుమయ్య కంపెనీ వరకు రోడ్డు విస్తరణ పనులు చేయాలని స్థానిక ప్రజలు, స్థానిక కార్పొరేటర్ అనేక మార్లు కోరారని తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నార్ల వెంకటేశ్వర ఆడిటోరియం పనులు పూర్తి చేయటానికి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అంగీకారం తెలిపారన్నారు. కార్పొరేటర్ మానం పద్మ శ్రీ, మానం శ్రీనివాస్, వేములపల్లి విఠల్, మాకినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ, శిక్షణా సేవా సమితి వితరణ

ప్రజాశక్తి - చేబ్రోలు

వేజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వేజెండ్ల మెయిన్ ప్రాథమిక పాఠశాలకు రూ. 60వేల విలువ కలిగిన కంప్యూటర్ ఉపకరణాలను గుంటూరు ప్రేరణ, శిక్షణ సేవా సమితి గురువారం అందజేశారు.సంస్థ ఫౌండర్ నోటు నాగార్జున, ప్రెసిడెంట్ వెంకటకృష్ణారెడ్డి ఈ సందర్భంగా మానిటర్, ప్రింటర్‌లు, వెబ్‌స్కానర్లు, పర్యావరణ పరిరక్షణకు హైస్కూలుకు 200 రకాల పండ్ల మొక్కలు, ప్రైమరీ స్కూలుకు 100 పూల మొక్కలను అంద ేజేశారు. వారు మాట్లాడుతు పాఠశాలల్లోని విద్యార్థు లకు కమ్యూనికేషన్ నైపుణ్యాభివృద్ధి కోసం స్పోకెన్ ఇంగ్లీషు తదితర శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. 2017లో సంస్థను ఏర్పాటు చేశామని, సేవాసమితి నిర్వహించే విత రణ కార్యక్రమాలను ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థు లు పాల్గొన్నారు.





# నాగభూషణంకు కందుకూరి పురస్కారం

### ప్రజానాట్య మండలి నా మాతృ సంస్థ : గాదె

ప్రజాశక్తి- తాడేపల్లి

తెలుగునాటకరంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళారంగప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కందుకూరి విశిష్ట పురస్కారాన్ని గుంటూరు జిల్లా నుండి ఉండవల్లి గ్రామానికి చెందిన గాదె నాగభూషణం అందుకున్నారు. ఎఫ్ డి సి ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన తెలుగు నాటక రంగదినోత్సవ వేడుకలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, నాటకఅకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ సినీ రచయిత బుర్రాసాయిమాధవ్ ద్వారా గాదెనాగభూషణం కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. 1998 జనవరి 14 న ఉండవల్లి రామాలయం లో "పద్మవ్యూహం" నాటిక లో ఇంటియజమాని పాత్రలో నటించటం ద్వారా గాదెనాగ భూషణం రంగస్థల ప్రస్థానం ప్రారంభమయ్యింది. అప్పటి నుండి వీధినాటికలు, పౌరాణిక, సాంఘీక నాటిక, నాటకాలు, సినిమాలు, షార్ట్ ఫిలిమ్స్ ఇలా కళారంగంలో నటుడుగా,రచయితగా, దర్శకునిగా గాదె నాగభూషణం ఎన్నో అవార్డులు, రివార్డులు పొంది తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ప్రజానాట్యమండలి తన మాతృ సంస్థఅని, నటనలో ఓనమాలు నేర్చుకుంది అక్కడేనని గర్వంగా చెప్పుకుంటారు. అత్యంత ప్రతిష్టాత్మక మైన కందుకూరి విశిష్ట పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాదెనాగభూషణం అందుకోవటం పట్ల కళాకారులు, ఉండవల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### సాదాసీదాగా ముగిసిన సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - తెనాలిరూరల్




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి చెన్నకేశవులు

తెనాలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడివో అత్తోట దీప్తి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు సమావేశానికి అధ్యక్షత వహించారు. పలు శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో 2024-25కు సంబంధించిన సాంవత్సరిక గణాంకాలను ఆమోదించారు. గ్రామాల్లో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలు, వీధిదీపాలు ఏర్పాట్లు, వీధి శునకాలు బెడద, బస్సు సర్వీసుల ఏర్పాటుపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ప్రధానంగా కొలకలూరు గ్రామంలో నెలకున్న అనేక సమస్యలపై ఎంపిటిసి కాలిశెట్టి ఫణికుమార్ అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ అధికారులపై ఆరోపణలు చేశారు. గ్రామీణ ఉపాధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రూరల్ గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్లు అవసరం ఎంతైనా ఉందని జల్ జీవన్ మిషన్ అధికారులను మాజీ ఎంఎంపి చెన్నుబోయిన శ్రీనివాసరావు కోరారు. అనంతరం ఎపిపి చెన్నకేశవులు మాట్లాడుతూ తాగు నీరు సమస్య తలెత్తకుండా అవసరమైన చోట బోర్లు నిర్మాణం, చేతి పంపులు ఏర్పాటుకు ఆమోదం తెలిపామన్నారు. 2025 మార్చి 31 నాటికి ప్రారంభించని పనులను రద్దుపరచి వాటి స్థానంలో కొత్తపనులను ప్రారంభించడానికి ఆమోదం తెలిపామన్నారు. రానున్న వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, పలు శాఖల అధికారులతో పాటు వైస్ ఎంపిపి కోడూరు స్వప్న, కార్యాలయ పరిపాలనాధికారి ఎ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం పట్ల హర్షం

**ప్రజాశక్తి - మాచర్ల**

దళితుల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి చంద్రబాబునాయుడి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రుజువు చెసిందని ఎపి ఎస్‌సి కార్పోరేషన్ డైరక్టరు సాతులూరి కుమార్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణ అంశం మొదలైందన్నారు. వర్గీకరణకు సహకారం అందించిన ప్రధాని మోది , సిఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు తాము రుణపడి ఉంటామన్నారు. సమావేశంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాస్, అధికార ప్రతినిధి బల్లెదుల ప్రకాష్‌బాబు, మాచర్ల వాసు, మామిడి రవి, విజయ్, పేరయ్య, మాచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - పల్నాడు జిల్లా**

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ 2024 - 2025 పరీక్ష ఫలితాలలో పట్టణంలోని 60 రోడ్‌లో గల శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ నాగుల్ మీరా శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకురాగా విద్యార్థులకు కలెక్టర్ అరుణ్ బాబు బహుమతులు అందజేశారు. 6వ తరగతి విద్యార్థి ఆర్లగడ్డ కుశల్‌కు గ్రాండ్ ప్రైజ్‌గా లాప్టాప్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ అప్పాజీ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, సి-బ్యాచ్ ఇంచార్జ్ సుబ్బారావు, క్యాంపస్ ఇంచార్జ్ వీరయ్య ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆత్మరక్షణపై అవగాహన కలిగియుండాలి

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సంబేలు శాంతి బాయి అంతర్జాతీయ ఒలంపిక్ సిల్వర్ మెడల్ విజేత డాక్టర్ బాలాజీ నాయక్ సహకారంతో ఆత్మ సంరక్షణ ఉచిత శిక్షణ తరగతులు కార్యక్రమం మాచర్ల మండలం గన్నవరం ప్రభుత్వ ఎలీమెంటరీ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థినులకు అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా తమను సంరక్షించుకోవాలో, దాడుల నుండి ఎలా తప్పించుకోవాలో , విధంగా తెలివిగా వ్యవహరించాలో విద్యార్థులకుచిన్నారులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో అన్వర్ ఖాన్, కృష్ణ నాయక్, రాఘవయ్య, హనుమంతరావు, లింగం బ్రహ్మయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

## మసీదులకు ఎమ్మెల్యే జూలకంటి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - మాచర్ల**

మాచర్ల టౌన్‌లోని పలు మసీదులకు గురువారం ఉదయం ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయాన్ని అందించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు పట్టణంలోని 15 మసీదులకు విద్యుత్ బకాయిలున్న విషయాన్ని ఎం.ఎల్.ఎ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎం.ఎల్.ఎ సదరు బకాయిలను తాను చెల్లిస్తానని హామీ ఇచ్చారు. మొత్తం రూ 1.15లక్షల నగదును మర్కస్ మసీదులోని పెద్దలకు అంద జేశారు. విద్యుత్ బకాయిలకు సాయం అందించిన జూలకంటి బ్రహ్మానందరెడ్డికి తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు, ముస్లిమ్ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి

**ప్రజాశక్తి-ఈపూరు**

రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని జిల్లా శిక్షకులు సైదయ్య అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ గ్రామంలోప్రకృతి వ్యవసాయ గ్రామసభ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ ప్రకఅతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రైతులు, వ్యవసాయ కూలీలు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం వ్యవసాయ విధానాన్ని రైతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి సిరంపల్లి ఆంజనేయులు,మాస్టర్ ట్రైనర్స్ భాస్కరరావు, తిరుపతిరావు, శివలక్ష్మి, నాగరాజు వీరాంజనేయులు పాల్గొన్నారు.







పెదకూరపాడులో జీవామృతం తయారు చేస్తున్న అధికారులు, క్రోసూరులో ప్రదర్శన

**ప్రజాశక్తి - పెదకూరపాడు**

స్థానిక ఆర్‌ఎస్‌కె లో మండల స్థాయి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు, సెర్ప్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయశాఖలతో మండలం లెవెల్ కన్వర్జెన్సీ సమావేశం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ ఏ ఓ శాంతి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలంలో పీఎండీస్ (నవధాన్య విత్తనాలు) చల్లాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడ పీడల్ని నివారించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా అదనపు మేనేజర్ ప్రేమ్ రాజ్ మాట్లడుతూ ప్రీ మాన్ సూన్ డ్రై సొయింగ్ వేయడం వలన నేల నీటిని నిలువ చేసుకొనే శక్తి పెరుగుతుందన్నారు. ఏ పి ఎమ్ సునీత మాట్లాడారు. మండల సీసీ లు శ్రీనివాస రావు, ప్రసాద్ మండల సమైక్య అధ్యక్షురాలు శివ రంజని , వి ఓ ఏ లు వి ఏ ఏ లు ,జిల్లా ప్రకఅతి వ్యవసాయ సిబ్బంది వై పీ స్వాతి ఎన్ ఎఫ్ ఎ నందకుమార్, బి.అప్పలరాజు డివిజన్ మాస్టర్ ట్రైనర్ మధు బాబు, యూనిట్ ఇంచార్జీ అమూల్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - క్రోసూరు**

ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తూ అంతర పంటలు వేయటం ద్వారా రైతన్నలకు ఆదాయంతో పాటు భూమికి రక్షణ పొంది కావలసిన సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది భూమి ఆరోగ్యంగా ఉంటుందని గ్రామ టీడీపీ సభ్యులు అన్నారు. క్రోసూరు మండలంల ోని దొడ్లేరు గ్రామంలోని రైతుసేవాకేంద్ర వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జి సావిత్రి మాట్లాడారు. ప్రకఅతి వ్యవసాయ విభాగంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో, అనుబంధ శాఖలతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు జాను, చందు, సైదా వెంకటేశ్వర రెడ్డి, సత్తార్, ఇందిరమ్మ శ్రీను ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లేందుకు సిబ్బంది గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని, అదేవిధంగా ప్రతి ఒక్క రైతు వారికి భూమిలో మొత్తం విస్తీర్ణంలో( పీఎండిఎస్) సాగు చేయాలన్నారు. డివిజన్ మాస్టర్ ట్రైనర్ జయలక్ష్మి, పవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఏపి లో తనకున్న మొత్తం పొలమును నమోదు చేసుకోవాలని వారికి ప్రతి పంటలో క్రాప్ జామెంట్రీ తెలియజేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలా బీ దివ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డిజిటల్ నరసింహారావు, కృష్ణవేణి షహనాజ్, అరుణ, ఉష, చందాని గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 21 నుండి ఇంటింటి సర్వే నిర్వహించాలి

**ప్రజాశక్తి - క్రోసూరు**

ఈ నెల 21వ తేదీ నుండి 25 వ తేదీ వరకు కొమరోలు మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు,అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంగా ఇంటింటి సర్వే నిర్వహించి బడి ఈడు గల బాల బాలికలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేందుకు తమ వంతు కృషి చేయాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారి 1 ఏకుల ప్రసాదరావు ఎం ఈ ఓ 2 గణేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ బడి ఈడు గల బాల బాలికలు ఎక్కువ శాతం ప్రైవేటు పాఠశాలల్లోనే చేరుతున్నట్లు విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. బడి మానేసిన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించి విద్య ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంగా



కృషి చేయాలని ఆయన సూచించారు. 025- 26 విద్యా సంవత్సరంలో బడి ఈడు గల బాల బాలికలు అందరూ ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలు బడి ఈడు వచ్చిన వెంటనే సమీపంలోని పాఠశాలల్లో చేరే విధంగా సమన్వయంగా కఅషి చేయాలని తెలిపారు. పాఠశాలల నిధుల వినియోగ ధ్రువపత్రాలు సమర్పించాలన్నారు.

## వైభవంగా చెన్నకేశవుని రథోత్సవం

**ప్రజాశక్తి - మాచర్ల**



శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి రథోత్సవం గురవారం మాచర్లలో అంగరంగ వైభవంగా జరిగింది. వేల సంఖ్యలో భక్తులు హజరైనారు. అర్చకులు కొండవీటి రాజగోపాల చార్యులు ఆధ్వర్యంలో ఇఒ పూర్ణచంద్రరావు పర్యవేక్షణలో ప్రత్యేకంగా అలంకరించిన రథంపైకి విగ్రహాలను చేర్చారు. ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానం దరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, జూలకంటి గౌతంరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి, మద్దిగపు చినవెంకటరామిరెడ్డి, కంభంపాటి అనిల్‌కుమార్, మారం ప్రసాదరావు, సూరే యల్లమంద, బండ్ల బ్రహ్మం, కొమెర అనంతరాములు, గాజుల గణేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు రథోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా రథోత్సవ వేడుకలు పూర్తి అయ్యేందుకు కృషి చేశారు.

### మారం వారి ఆధ్వర్యంలో రథానికి ప్రత్యేక పూలతో అలంకరణ

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం సందర్భంగా ఉరేగింపుగా వెళ్ళే రథాన్ని రక,రకాల పూలతో అలంకరించారు. ప్రముఖ వ్యాపారులు మారం ప్రసాదరావు, మారం రామక్రిష్ణ కుటుంబ సభ్యులు వీటిని అందజేశారు.

### భక్తులకు ఆహర, పానీయాలు అందించిన స్వచ్ఛంద సంస్థలు

**ప్రజాశక్తి - మాచర్ల రూరల్**

రథోత్సవం సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులకు పట్టణంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేసి త్రాగునీరు, మజ్జిగ, పులిహోర, పెరుగన్నం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆహోర, పానీయాల స్టాల్స్ ప్రారంభం చేశారు. స్టేట్ బ్యాంక్ వారు మజ్జిగను, నవోదయ సైకిల్ షోరూమ్ ఓనర్ కటకం శేషగిరిరావు తన షాపు వద్ద మజ్జిగను, ఫ్రూట్ మార్కెట్ వారు ఫ్రూట్ మార్కెట్‌లో పులిహోర, మజ్జిగను, పరాశక్తి సిమెంట్ డీలరు తన షాపు వద్ద పులిహోరను, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ, స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.





## కె-రిడ్జ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే...

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నరసరావుపేట మండలంలోని జన్నగడ్డ గ్రామ పరిధిలో గల కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కిండర్ గార్డెన్ విద్యార్థులకు గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ వేడుక ప్రీ ప్రైమరీ చిన్న పిల్లలు గ్రాడ్యుయేషన్ దుస్తులు, టోపీలు ధరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్ ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలతో అందరిని ఆలరించారు. ప్రిన్సిపల్ జి.బర్నబాస్ విద్యార్థులను గ్రాడ్యుయేషన్ పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**ప్రజాశక్తి - యడ్లపాడు**

మండలంలోని బోయపాలెం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో గురువారం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆహారపు అల వాట్లపై ఆరోగ్యపరమైన సరికొత్త అంశాలపై అవగాహన అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎన్. సువర్ణ కుమారి, ఉపాధ్యక్షుడు వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య పనులు...

**ప్రజాశక్తి - పల్నాడు జిల్లా**

నరసరావుపేట పట్టణంలో శివ సంజీవయ్య కాలనీలోని క్రిస్టియన్స్ సమాధులతోటలో గురువారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గని ఆ ప్రాంతంలోని పిచ్చి మొక్కలను తీసివేసి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. కార్యక్రమంలో పాస్టర్, క్రిస్టియన్స్ మత పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ అధికారులు స్పెషల్ శానిటేషన్‌లో పాల్గన్నారు. పక్కనే ఉన్న దళిత క్రిస్టియన్ హాల్ కు రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరగా, త్వరలోనే క్రిస్టియన్ హాల్ కు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

# నాడు పేదల నివాసాలు అడ్డు- నేడు వ్యాపార సముదాయాలే ముద్దు

▸ విచ్చలవిడిగా మాంసం, చేపల విక్రయాలు
▸ అపార్ట్‌మెంటుల మురుగు నీరు అంతా పంట కాలువలోకి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

స్వచ్ఛ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు ఇచ్చిన, ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూర్ రోడ్డులో ప్రభుత్వ నిబంధనలేమి పట్టీ పట్టనట్టుగా ఉన్నాయి. ప్లాస్టిక్ వ్యర్ధాలు, చేపలు, మాంసం విక్రయ దారులు వ్యర్థాలన్నీ పంట కాలువలో వేస్తున్నారు. ప్రాతూరు రోడ్డుకు ఇరువైపులా దుర్గంధం వెదజల్లుతూ, అటువైపుగా వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు సమస్య తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుంది. 2022వ సంవత్సరం అప్పటి వైసీపీ ప్రభుత్వం రోడ్డు వెడల్పు పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, పేదల నివాసాలను తొలగించింది. అక్కడ ఇల్లు వేసుకున్న 33 కుటుంబాలకు కొంత నగదు ఇచ్చి, తాడేపల్లి పోలకంపాడు ప్రాంతంలో ఇల్లు వేసుకునేందుకు స్థలాలు ఇచ్చారు. మరల మూడు సంవత్సరాలు తర్వాత చేపలు, మాంసం వ్యాపారులు ఇష్టా రాజ్యంగా స్థలాలు ఆక్రమించుకొని ప్రాతూరు రోడ్డులో ఒకవైపు పంట కాలువను పాడు చేస్తూ, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడానికి కారణం అవుతున్నారు. కుంచన పల్లి జాతీయ రహదారి నుండి ప్రాతూర్ రోడ్డు, అపర్ణ బహుళ అంతస్తుల భవనం వరకు ఇరువైపులా ఉన్న అపార్ట్మెంటుల మురుగు నీరు అంతా పంట కాలువలో పెడుతూ, పంట కాలువ రూపురేఖలే మార్చి వేశారు. రోజుకో వ్యాపారి పంట కాలవ ప్రక్కన స్థలాలు ఆక్రమించుకొని యదేచ్చగా వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో పలువురు బాహాటంగానే మున్సిపల్ అధికారుల తీరుపై చర్చించు కుంటున్నారు. ఈ ఆక్రమణలు అధికారులకు తెలిసే జరుగుతున్నాయా? లేక ముడుపులు చెల్లిస్తేనో అనుమతులు ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. జనాభా, వాహనాల రద్దీ పెరిగి ప్రాతూర్ రోడ్డు లో ట్రాఫిక్ అంతరాయం అప్పుడప్పుడు ఏర్పడుతూనే ఉంది. ఈ వ్యాపార సముదాయాలు వ్యాపారులతో సమస్య మరింత జటిలమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. సమస్య తీవ్రతరం కాకముందే, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రాతూరు రోడ్డులో ఆక్రమణలు జరగకుండా అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



పేదల నివాసల వద్ద ఏర్పాటు చేసి వ్యాపార సముదాయాలు

## ఎస్ఆర్ఎంలో యూకే ఎడ్యుకేషన్ ఫెయిర్

-బ్రిటన్ వర్సిటీల ప్రతినిధులు హాజరు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బుధవారం యూకే ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, అచీవర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ విద్యా ప్రదర్శనను వర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. బ్రిటన్‌కు చెందిన వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు, విద్యావంతులు ఫెయిర్‌కు హాజరై విద్యార్థులకు పలు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలూమ్ని యూనియన్ వ్యవస్థాపకులు డాక్టర్ పనమ్ ఆరోబా, యూకే పార్లమెంట్ మాజీ సభ్యులు వీరేంద్ర శర్మ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ నిటేషన్స్ డైరెక్టర్ లక్ష్మీనరసింహన్ పాల్గొన్నారు.



## కదం తొక్కిన రెడ్ షర్టు వాలంటరీలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

జనసేవా దళ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో శిక్షణ తీసుకున్న రెడ్ షర్ట్ వాలంటరీలు కవాతుతో కదం తొక్కారు. ముందుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాజీ సిపిఐ కార్యదర్శి యార్లగడ్డ సుబ్బారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ యార్లగడ్డ సుబ్బారావు విగ్రహానికి పూలు జల్లి నివాళు లర్పించారు. జనసేవా దళ్ శిక్షణ తరగతులకు ఇన్ స్ట్రక్టర్లుగా నార్ల వెంకటేశ్వరరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పిఎల్ వెంకటేశ్వరరావు, హేమ శంకర్, మురళిలా సారథ్యంలో రెడ్ షర్ట్ వాలంటరీలు కవాతును గ్రామ పురవీధుల్లో కవాతు నిర్వహించి బహిరంగ సభ దగ్గరకు చేరుకున్నారు. కవాతు కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య, సహాయ కార్యదర్శిలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరావు పాల్గొన్నారు.

## హజ్ కమిటీ సభ్యులుగా జబీన్

ప్రజాశక్తి - దుగ్గిరాల



మండల ఎంపీపీ షేక్ జబీన్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హచ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 13 మంది సభ్యులు ఉండే ఈ కమిటీలో ఆమెను లోకల్ బాడీ కేటగిరి కింద నియమించారు. కమిటీ సభ్యుల పదవి కాలం మూడు సంవత్సరాల పాటు ఉంటుంది. ఈ సందర్భంగా జబీన్ దంపతులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు సూపర్ రెంటెండెంట్ చంద్రమోహన్, ఈ ఓ పిఆర్డి జవహర్‌లాల్ నెహ్రూ, పంచాయతీరాజ్ ఏఈ గోవర్ధన్ రావు, టీడీపీ నాయకులు తోటకూర సీతారామయ్య వాసిరెడ్డి, శ్రీనివాసరావు, ఎం.శరత్, ఏ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌టివి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి



చలివేంద్రాన్ని ప్రారంభించిన పద్మశాలీయ రాష్ట్ర డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అబద్దయ్య

మంగళగిరి పట్టణలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఎల్ టీవీ సాస్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును ఆంధ్రప్రదేశ్ పద్మశాలియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య గురువారం ప్రారంభించారు. సాస్ కమ్యూనికేషన్స్ అధినేత ఇందు మాట్లాడుతూ నిత్యం రద్దీగాఉండే ఈ ప్రాంతంలోని వాహన దారుల పాదచారుల వేసవి దాహాన్ని తీర్చేందుకు సాస్ కమ్యూనికేషన్స్ ఎల్ టీవీ సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సాస్ కమ్యూనికేషన్స్ అధినేత సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి



చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాస్

మంగళగిరి నగరంలోని వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. పోతినేని శ్రీనివాసరావు వాహనదారులకు, పాదచారులకు మజ్జిగ, చల్లటి మంచినీరుతో పాటు పులిహోర, చక్కెర పొంగలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నంగళం ప్రసాద్, కర్నాటి శివసత్యన్నారాయణ, కె.విష్ణుమూర్తి, గండికోట రాజారావు, గండికోట వీరరాఘవులు, గండికోట అచ్చియ్య, పంచల శివన్నారాయణ, బేతపూడి మధుబాబు, నల్లమోలు నాగరాజు, దుంపల సోములు, నంద్యాల గోపాలం పాల్గొన్నారు.

## 'భూములు ఇవ్వడానికి రైతులు సుముఖంగా లేరు..

ప్రజాశక్తి - తుళ్లూరు



అమరావతి నిర్మాణానికి మరో 44వేల ఎకరాలు ఇవ్వడానికి రైతులు సుముఖంగా లేరని బిజెపి మండల ఉపాధ్యక్షులు సరిపూడి సాంబశివరావు అన్నారు. మండల కేంద్రం తుళ్లూరులో గురువారం సాంబశివరావు మాట్లాడుతూ అమరావతి నిర్మాణానికి 11 సంవత్సరాల క్రితం 29 గ్రామాల రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని,అమరావతి ఉద్యమంలో రైతులు ప్రధానంగా మహిళా రైతులు పోలీసుల లాఠీ దెబ్బలు, నిర్బంధాలకు గురయ్యారని,నేటికీ అక్రమ కేసులతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులు ఇచ్చిన భూముల్ని ప్రభుత్వం ఇంతవరకు అభివఅద్ధి చేయలేదన్నారు. రోడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించలేదన్నారు. తాత్కాలిక నిర్మాణాల పేరుతో కాలయాపన చేసిందన్నారు. ముందు రైతుల ప్లాట్లను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల

ప్రజాశక్తి - చేబ్రోలు



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర

ఇంటర్ జిల్లా స్థాయి టాపర్లుగా ఫలితాలు సాధించిన సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన స్థానిక ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్. జూనియర్ ఇంటర్ మరియు సీనియర్ ఇంటర్ లో చేబ్రోలు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 91% ఫలితాలు సాధించిన సందర్భముగా గురువారం కళాశాలలో అభినందన సభను నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ధూళిపాళ్ల వీరయ్య చౌదరి ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ కె.సుచరిత తెలిపారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు విద్యార్థులకు అధ్యాపకులకు తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ జుబేర్ , లైబ్రేరియన్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ కె సుచరిత , మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు , తెదేపా మండల అధ్యక్షుడు మహిళా రామరాజు జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్ధారక పరీక్షలు

ప్రజాశక్తి - దుగ్గిరాల



క్షయ వ్యాధి కలిగి ఉన్న వారి కుటుంబ సభ్యులకు గురువారం టిబి టెస్టులు నిర్వహిం చారు. ఎయిమ్స్ ఆసు పత్రికి చెందిన డాక్టర్ ఉత్కర్ష తివారి గురువారం స్థానిక పీహెచ్సీలో వారి చర్మంపై ఇంజక్షన్ ఇచ్చారు ఇంజక్షన్ ఇచ్చిన చోట 48 గంటల్లో 5ఎం ఎం కన్నా ఎక్కువ ర్యాష్ వచ్చినట్లయితే వారికి టీవీ లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించి వైద్య సేవలు అందజేస్తామని పిహెచ్సి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి టీవీ యూనిట్ సూపర్‌వైజర్ పల్లికొండ రవికుమార్ పిహెచ్సి హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బారావు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ చొరవతో గర్భిణీకి సురక్షితంగా ఆపరేషన్

ప్రజాశక్తి - తెనాలి



పట్టణంలో నిండు గర్భిణీ ప్రసవానికి సంబం ధించి తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సకాలంలో వైద్య సేవలు అందని విషయం తెలుసుకున్న తహశీల్దార్ కేవీ గోపాలకఅష్ణ మానవతా దఅక్పథంతో స్పందించారు. ఈనెల 2న పట్టణానికి చెందిన 29 ఏళ్ళ మహిళ బక్క సుమిత్రా దేవికి రెండవ కాన్పు విషయంలో సమస్య ఎదురయింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్, సామాజిక సేవా భావంతో పనిచేస్తున్న డి శారద సర్వీస్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ శారదను సంప్రదించారు. గర్భిణిని అక్కడ హాస్పిటల్ లో చేర్పించటంతో డాక్టర్ శారద పర్యవేక్షణలో ఆమెకు సురక్షితంగా ఆపరేషన్ జరిగిం ది. తల్లి బిడ్డ క్షేమంగా ఆసుపత్రి నుంచి గురువారం డిశ్చార్జి కావడ ంతో తాహశీల్దార్ సంతోషం వ్యక్తం చేశారు. మహిళ భర్త మహేష్ తో కలిసి డాక్టర్ శారదకు తహశీల్దార్ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల గ్రామ పరిధిలో 23 లక్షల 45 వేల రూపాయలతో సర్పంచ్ బాణావతి ఖుషి భాయ్ సహకారంతో వివిధ అభివఅద్ధి పనులు పూర్తి చేసినట్లు కార్యదర్శి వివేకానంద తెలిపారు. పంచాయతీ కార్యాలయం మరమత్తులతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పంచాయతీ నిధులు మరియు 15 ఫైనాన్స్ నిధులతో ఈ పనులు పూర్తి చేశారు . ఇవి గాక ఉపాధి హామీ పథకం కింద డొంక రోడ్లు పంట కాలువలో మరమత్తులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ పరిధిలో మరో 40 రకాల అభివఅద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.



## పూడికతీత పనులు పరిశీలించిన చైర్‌పర్సన్

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక గురువారం పట్టణంలో పర్యటించారు. స్థానిక 23వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీ లో కల్లు కొట్టు ప్రాంతం నుంచి వైకుంఠపురం రైల్వే ట్రాక్ వరకు మెయిన్ డ్రైన్ లో తుటాకు, పూడిక తీత పనులు పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శానిటేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పట్టణంలోని డ్రెయిన్లు ప్రాధాన్యత క్రమంలో పూడికతీత చేపడతామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం. సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాశాల సెక్రెటరీ, తదితరులు

## 25 నుండి టిజెపిఎస్‌లో వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజీలో ఈనెల 25వ తేది నుండి మేనెల చివరి వరకు స్పోర్ట్స్, గేమ్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్ కామేశ్వరశాస్త్రి తెలియచేశారు. గురువారం కళాశాలలో వేసవి శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు విద్యాసంస్థలు ఉండవు కాబట్టి ఎవరికి నచ్చిన క్రీడల్లో వాళ్ళు బాగా సాధన చేసే సమయం ఈ వేసవి శిక్షణ ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్.శివాజీ మాట్లాడుతూ ఈ వేసవి కోచింగ్ శిక్షణ శిబిరంలో స్పోర్ట్స్, గేమ్స్‌కి సంబందించి అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, క్రికెట్, కబడ్డీ, ఫుట్‌బాల్, రైఫిల్ షూటింగ్, టేబుల్ టెన్నిస్, చెస్, యోగ, అర్చరీ, వెస్ట్రన్ డాన్స్ వంటి వాటిలో శిక్షణ ఉంటుందని, శిక్షణ శిబిరం పూర్తయ్యాక ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం, టీషర్ట్, మెడల్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఆర్.శివాజీ (9849703144) డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్ (9849854221)ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, పల్నాడు జిల్లా పెంటాథలన్ అసోసియేషన్ సెక్రటరీ సైదయ్య, వివిధ క్రీడా శిక్షణ కారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఇన్‌చార్జి మేయర్ సజీలా

## గుంటూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### నగర ఇన్‌ఛార్జి మేయర్ షేక్ సజీలా

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో అభివృద్ధి పనులకు తగిన నిధులు మంజూరు చేయాలని నగర ఇన్‌చార్జి మేయర్ షేక్.సలాజీ కోరారు. తిరుపతిలో గురువారం జరిగిన 16వ ఆర్థిక సంఘం కమిషన్ అర్బన్ అండ్ లోకల్ బాడీస్ సమావేశంలో జిఎంసి ఇన్‌ఛార్జి మేయర్ షేక్ సజిలా పాల్గొని నగ అభివృద్ధికి సంబంధించిన నిధులపై సమగ్రమైన వివరాలను ఆర్థిక సంఘం చైర్మన్ పనగారియాకు వివరించారు. జిఎంసి ఈఈ సుందర్‌రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమ రావతి సర్కిల్, గుంటూరు మాడ్యూల్ వారు గురువారం గుంటూరు మెయిన్ బ్రాంచి ఈ-కార్నర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి, మజ్జిగ, త్రాగునీరు పంపిణీ చేశారు. ఈ చలివేంద్రాన్ని ఇండస్ట్రియల్ ఫైనాన్స్ బ్రాంచి గుంటూరు డిజిఎం నరేంద్రకుమార్ చౌదరి, స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ గుంటూరు మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.కోటిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు మెయిన్‌బ్రాంచి ఎజిఎం ఎ.రామ్‌ప్రసాద్, చీఫ్ మేనేజర్ కిషోర్‌కుమార్, ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ రీజనల్ సెక్రెటరీ జయకుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ డిజిఎస్.సుధాకర్, ఎస్ఈడబ్ల్యూఎ ఎజిఎస్ విజయబాబు, సొసైటీ ప్రెసిడెంట్ కృష్ణమోహన్‌బాబు పాల్గొన్నరు.

## ఆర్‌విఐటిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి

ప్రజాశక్తి-గుంటూరు




సర్వేపల్లి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కళాశాల ప్రెసిడెంట్, అధ్యాపకులు

చేబ్రోలు ఆర్‌వి ఐటిలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఆర్.వంశీకృష్ణ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి గా సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వి.వి.కృష్ణయ్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ఆర్.లక్ష్మయ్య

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా మే 20వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెలో రోడ్ రవాణా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పాతగుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం జి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రవాణా కార్మికులు 24 గంటలు ఎటువంటి భద్రత లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి రక్షణకు సామాజిక సంక్షేమ చట్టం తేవాలని డిమాండ్ చేవారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ బ్యారెల్ ధర 65 డాలర్లు ఉంటే దేశంలో డీజిల్ ధర రూ.33.50లు ఉండాలని, కానీ రకరకాల ట్యాక్స్‌ల పేరుతో రూ.100లు వసూలు చేస్తూ, కార్మికుల రక్త మాంసాలను ప్రభుత్వాలు పిండుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు రవాణా వ్యవస్థను అప్పజెప్పేందుకు టోల్ గేట్లు, ఓలా ఉబర్ రాపిడో వంటి సంస్థలకు కమిషన్లు ఇవ్వడంతో పాటు వాటిపై ఎటువంటి పర్యవేక్షణ లేదన్నారు. కార్మిక సంఘాల ఉనికిని నిర్వీర్యం చేయటానికి, కంపెనీలకు కార్మికుల్ని కట్టుబానిసలుగా మార్చటానికి లేబర్ కోడ్‌లు తెచ్చారన్నారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టడానికి జరిగే సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో రూ.10వేలు డ్రైవర్లకు ఇచ్చిందని, అయినప్పటికీ రకరకాల పేర్లతో తిరిగి వసూలు చేసిన కారణంగా డ్రైవర్లు తిరస్కరించారు అన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎలాంటి సాయం చేయకపోగా, ఆర్‌టిఎ అధికారుల ద్వారా భారీ జరిమాణాలు వసూలు చేస్తుందన్నారు. ఫీజులు, పెనాల్టీలు, టోల్గేట్ రేట్లు భారీగా పెంచిందన్నారు. ఈ విధానాలు రవాణా కార్మికుల ఉపాధిని పెద్ద ఎత్తున దెబ్బతీస్తున్నాయన్నారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు, రాష్ట్ర నాయకులు సురేష్, పోలినాయుడు, కె.నాగేశ్వరరావు, బి.లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్‌వలి, ఎం హరిపోతురాజు, ఎం.రాజా, జి.శంకర్రావు, రాంబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్క్

### జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉచిత ఇసుక విధానం, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు భూసేకరణ, తాగునీటికి సమ్మర్ యాక్షన్ ప్లాన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఎంఎస్ఎంఈ సర్వే, ఎంఎస్ఎంఈ పార్కులు, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు భూములు గుర్తించడం జరిగిందన్నారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో నిర్దేశించిన విధంగా ఈ వేస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నగరపాలక సంస్థతో అనుసంధానమైన ఏజెన్సీకి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్‌కు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, డీపీఓ సాయికుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ-వేస్టు సేకరణకు ప్రత్యేక కేంద్రాలు

### 19న ప్రత్యేక కార్యక్రమాలు : కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 19న స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ప్రత్యేక అంశాల ప్రాతిపదిన చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈనెల 19న ఈ-వేస్ట్ నిర్వహణపై చేపట్టనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈ-వేస్ట్ అందించే ప్రజలు తప్పనిసరిగా రశీదు పొందాలని సూచించారు. సిఆర్డిఏ చేపట్టిన ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 విస్తరణ పనుల్లో భాగంగా స్వర్ణభారతి నగర్ లో ప్రభావితమయ్యే ఆక్రమణదారుల్లో అర్హులకు ప్రభుత్వం నుండి ఇప్పటికే ఇంటి పట్టాలు అందాయన్నారు. విస్తరణలో నష్టం జరిగే ఇళ్లకు చట్ట ప్రకారం నష్ట పరిహారం అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీ, ఈ ఏడాది పన్ను అంతా ఒకేసారి చెల్లిస్తే మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ గడువు ఈ నెలాఖరు వరకే ఉన్నందున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీర్ఘకాలంగా పన్ను చెల్లించని వారిపై ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, అనధికార మీడియా డివైస్ డిస్ప్లే బోర్డ్ లను స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జిఎంసినే తొలగిస్తుందని స్పష్టం చేశారు. అనధికార లే అవుట్స్‌ని ఉపేక్షించబోమని, ఇప్పటికే కొన్ని తొలగించామని, తిరిగి కొందరు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలోని ప్రతి కమర్షియల్ సంస్థ జిఎంసి నుండి డిఅండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ కల్గి ఉండాలి, లేని వాటిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అపరాధ రుసుం లేదా సీజ్ చేస్తామని తెలిపారు. అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్ లను సచివాలయాల వారీగా ప్రత్యేక బృందాల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామని, అనధికార ట్యాప్ కనెక్షన్‌లు కలిగి ఉండడం చట్టరీత్యా నేరం, వారిపై చర్యలు తప్పవన్నారు. జిఎంసి నుండి తీసుకున్న నిర్దేశిత ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేపట్టేవారి నిర్మాణాలు నిలిపి వేయడం, ప్లాన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి, వచ్చే నెల నుండి పటిష్టంగా నిషేధం అమలు చేస్తామన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా ఫుట్‌పాత్‌కి వెనుకనే పెట్టుకోవాలని, త్వరలో రెండో వెండింగ్ జోన్ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్ల పక్కన అనధికార వాహనాల పార్కింగ్ నిషేధమని, ఇక నుండి అటువంటి వాహనా లను జిఎంసి సిబ్బంది తొలగిస్తారన్నారు. ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇస్తున్నామని, స్పందించని వారి స్థలాలను జిఎంసి స్వాధీనం చేసుకుంటాన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను సోమవారం నుండి పునః ప్రారంభంకు చర్యలు తీసుకుంటా మన్నారు.